
# బీజేపీలో చేరిన ముబారక్ పూర్ యువత




ఇది కద నిజం, నవాబుపేట్ : నవాబుపేట్ మండలంలోని ముబారక్ పూర్ గ్రామానికి చెందిన యువత పెద్ద సంఖ్యలో భారతీయ జనతా పార్టీ లో చేరారు. ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, పార్టీ సిద్ధాంతాలకు ఆకర్షితులై వారు ఈ నిర్ణయం తీసుకున్నారు. చేవెళ్ల మాజీ ఎమ్మెల్యే కె.ఎస్. రత్నం ఆధ్వర్యంలో, మండల అధ్యక్షుడు చంద్రకాంత్ అధ్యక్షతన ఈ చేరికల కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే కె.ఎస్. రత్నం నూతనంగా పార్టీలోకి వచ్చిన వారికి కండువాలు కప్పి బీజేపీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్ జాకా ప్రకాష్‌తో పాటు సంతోష్, శంకర్, దశరథ్, రాములు, ప్రకాష్, పవన్, వెంకటపతి, సంజీవరెడ్డి, డాకయ్య, చంద్రయ్య, బుచ్చయ్య, అనంతయ్య, శ్రీపతి, వెంకట్ రెడ్డి, ప్రకాష్ రెడ్డి, పర్మా రెడ్డి, వంశి రెడ్డి, పాండురంగారెడ్డి, నర్సింలు, సుశాంత్ రెడ్డి, బిక్షపతి, మల్లారెడ్డి, పరమేష్, విట్టల్ రెడ్డి, పురుషోత్తం రెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి, చే చంద్రయ్య, వై. వెంకట్ రెడ్డి, ఎస్. వెంకట్ రెడ్డి తదితరులు బీజేపీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ కార్యక్రమానికి నవాబుపేట మండల ఉపాధ్యక్షులు భీమ్ రెడ్డి, గ్రామ బూత్ అధ్యక్షుడు కిరణ్ సమక్షంలో నిర్వహించగా, ముఖ్య అతిథులుగా రాష్ట్ర నాయకులు కంజర్ల ప్రకాష్, శ్రీశైలం, శ్రీకాంత్ రెడ్డి, రమేష్ మరియు సీనియర్ నాయకులు కృష్ణా రెడ్డి పాల్గొని నూతన కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు.

# ఉలవపల్లె.. కొత్తపల్లె గ్రామాలలో 100 కుటుంబాలు టిడిపిలోకి చేరిక..!

**తెలుగుదేశం 100 కుటుంబాల సానుభూతి పరులకు కండువా కప్పి సాదరంగా ఆహ్వానించిన కడప జిల్లా టిడిపి జిల్లా అధ్యక్షుడు భూపేష్ రెడ్డి.**



ఇది కద నిజం న్యూస్ కడపజిల్లా సెప్టెంబర్ 13: జమ్మలమడుగు నియోజకవర్గ పరిధిలోని. పెద్దముడియం మండలం.. ఉలవపల్లె గ్రామానికి చెందిన ఈదుల రామ సుబ్బారెడ్డి, రాజగోపాల్ రెడ్డి, కిషోర్ రెడ్డి గార్లతో పాటు వారి ఆధ్వర్యంలో ఉలవపల్లె, కొత్తపల్లె గ్రామాల నుంచి 100 కుటుంబాలను, జమ్మలమడుగు తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి భూపేష్ రెడ్డి కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా కడప పార్లమెంట్ అధ్యక్షులు భూపేష్ సుబ్బరామిరెడ్డి మాట్లాడుతూ.. ఎన్డీఏ, కూటమి ప్రభుత్వం రెండేళ్ల పాలనలో చేసిన అభివృద్ధి, సంక్షేమాన్ని వివరిస్తూ.. ఆదివారం పెద్ద ఎత్తున ఉలవపల్లె, కొత్తపల్లె గ్రామాలలోని 100 కుటుంబాలలు తెలుగుదేశం పార్టీ కుటుంబంలో భాగస్వాములై నందుకు చాలా సంతోషంగా ఉందని పాత, కొత్త కలయికతో ముందుకు వెళుతూ గ్రామాలను అభివృద్ధి పథంలో నడిపిస్తామని భూపేష్ రెడ్డి హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారిలో మాజీ సర్పంచ్ కళావతి, పద్మావతి, స్వర్ణలత, నరసింహారెడ్డి, బీరం కొండారెడ్డి, వెంకట సుబ్బారెడ్డి, దానం, సంపత్, సుధాకర్, పుల్లారెడ్డి, దేవదాసు, పవన్, సునీల్, చెన్నయ్య, శ్రీనివాస్ రెడ్డి, అనిల్ కుమార్ రెడ్డి, గంగుల నాగార్జున రెడ్డి, సుధాకర్ రెడ్డి, వెంకట సుబ్బారెడ్డి, చిన్నబి, దివాకర్, తదితరులు ఉన్నారన్నారు. అనంతరం ఉలవపల్లె, కొత్తపల్లి గ్రామాలలో జమ్మలమడుగు శాసనసభ్యులు ఆదినారాయణ రెడ్డి, మరియు కడప పార్లమెంట్ అధ్యక్షుడు భూపేష్ సుబ్బరామిరెడ్డి. పర్యటనలో భాగంగా ఇరువురు కలిసి కొత్తపల్లి గ్రామంలో సుమారు 8.5 లక్షల రూపాయలతో నిర్మించిన ప్రభుత్వ పాఠశాల ప్రహరీ గోడను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి సభ్యులు జయ సింహారెడ్డి, డీకే కొండారెడ్డి, తెలుగుదేశం, బిజెపి నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు .

# పిట్లం మండలంలో విస్తారంగా వర్షం

- రైతుల్లో వెల్లివిరిసిన ఆనందం



ఇది కద నిజం, ఉమ్మడి నిజామాబాద్ జిల్లా పిట్లం: కామారెడ్డి జిల్లా పిట్లం మండల కేంద్రంతో పాటు మండలంలోని పలు గ్రామాల్లో ఆదివారం సాయంత్రం విస్తారంగా వర్షం కురిసింది. కొంతకాలంగా ఎండలు, ఉక్కపోతతో ఇబ్బందులు పడుతున్న ప్రజలకు వర్షంతో ఉపశమనం లభించింది. ఒక్కసారిగా కురిసిన వర్షంతో వాతావరణం చల్లబడగా, ప్రజలు ఊరట చెందారు. మండలంలోని పలు గ్రామాల్లో వర్షం కురవడంతో సాగులో ఉన్న పంటలకు ప్రయోజనం చేకూరుతుందని రైతులు ఆనందం వ్యక్తం చేశారు. ముఖ్యంగా వరి తదితర పంటలకు ఈ వర్షం ఉపయోగకరంగా ఉంటుందని రైతులు తెలిపారు. వర్షం కారణంగా పలు గ్రామీణ రహదారులపై వర్షపు నీరు చేరడంతో వాహనాల రాకపోకలకు కొంత ఇబ్బంది ఏర్పడింది. ఇదిలా ఉండగా, మరికొన్ని ప్రాంతాల్లో కూడా వర్షం కురిసే అవకాశం ఉందని ప్రజలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. వర్షంతో మండల వ్యాప్తంగా వాతావరణం ఆహ్లాదకరంగా మారింది.

# 50 సంవత్సరాలు దాటిన కార్మికులను తొలగించిన పద్మావతి హాస్పిటల్ మేనేజ్మెంట్ పై చర్యలు తీసుకోవాలి..!!

- సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి మనోహర్ డిమాండ్..




ఇది కద నిజం న్యూస్ కడపజిల్లా సెప్టెంబర్ 13: కడప రిమ్స్ జిజిహెచ్ నందు పని చేస్తున్న శానిటేషన్ కార్మికులను 50 సంవత్సరాల దాటిన వారిని తొలగించిన మేనేజ్మెంట్ పై కఠినంగా చర్యలు తీసుకోవాలని సిఐటియు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మనోహర్, లక్ష్మీదేవి, నగర అధ్యక్ష కార్యదర్శులు వెంకటసుబ్బయ్య, చంద్రారెడ్డిలు ఒక సంయుక్త ప్రకటనలో జిల్లా అధికారులను డిమాండ్ చేశారు. ముఖ్యంగా రాయలసీమ వ్యాప్తంగా పద్మావతి హాస్పిటలిటి మేనేజ్మెంట్ సర్వీస్ ఏజెన్సీ ప్రభుత్వ హాస్పిటల్ లో నడుస్తున్నదని తెలిపారు. అయితే ఒకపక్క ప్రభుత్వం 60 సంవత్సరాలు వున్నవారిని 62 సంవత్సరాలు చేస్తున్నదన్నారు. ఇంకా ఒక సంవత్సరం పెంచాలని ప్రభుత్వం ఆలోచన ఉన్నట్లు పత్రికలో వస్తుందని తెలిపారు. అయితే ప్రభుత్వ హాస్పిటల్ లో పనిచేస్తున్న శానిటేషన్ కార్మికులకు భిన్నంగా ఈ కాంట్రాక్టర్ వ్యవహరిస్తున్నారని తెలిపారు. రిమ్స్ ప్రారంభం నుంచి పనిచేస్తున్నటువంటి శానిటేషన్ కార్మికులను తొలగించడం దుర్మార్గమని తెలిపారు. క్వాలిఫికేషన్ పేరుతో సూపర్వైజర్స్ ను రోడ్డున వేయడం మరింత దారుణమని తెలిపారు. దీని వెనకాల అనేక రకాల అవినీతి స్కాం ఉన్నట్లు అర్థం అవుతుందని ఆరోపించారు. ఈ విషయంలో లోతుగా విచారణ జరిగితే మరిన్ని వివరాలు వెలుగులోకి వస్తాయని తెలిపారు. తక్కువ వేతనాలు ఇవ్వడం, సెలవులు ఇవ్వకపోవడం, కమిషన్ పేరుతో కోత కోయడం , సకాలంలో పిఎఫ్, ఈఎస్ఐ సక్రమంగా కట్టడం లేదని ఆరోపించారు. వీటికి సంబంధించిన అధికారులు నిమ్మకు నీరెత్తినట్టు కొందరు ఉండడం బాధాకరమని తెలిపారు. రాయలసీమ వ్యాప్తంగా 400 కోట్లకు పైగా టెండర్ వేసినట్టు చర్చ జరుగుతుందన్నారు. కనుక ప్రభుత్వం యంవోయు పేరు మీద 50 ఏళ్ళను దాటిన వారిని తీసేయడం దారుణమని తెలిపారు. కనుక రాష్ట్ర ప్రభుత్వం ఏ విధంగా 62 సంవత్సరాలు పెంచిందో అదే స్థాయిలో శానిటేషన్ కార్మికులను 62 సంవత్సరాలుగా కొనసాగించాలని కోరారు. ఇప్పటికే తొలగించిన దాదాపు 119 కార్మికులను విధుల్లోకి తీసుకోవాలని కోరారు. లేకపోతే ఆందోళన చేస్తామని హెచ్చరించారు. వీటన్నిటి పైన విచారణ జరిపి పద్మావతి హాస్పిటలిటి ఫెసిలిటీ మేనేజ్మెంట్ సర్వీస్ యాజమాన్యమైన భాస్కర్ నాయుడుపై చర్యలు తీసుకోవాలని కోరారు.

# గుంతలమయంగా సిద్దాపూర్ నుండి మద్దెల చెరువు రహదారి

**వాహనదారులకు తప్పని తిప్పలు**

**మరమ్మతులు చేపట్టాలని స్థానికుల డిమాండ్**



ఇది కద నిజం, ఉమ్మడి నిజామాబాద్ జిల్లా పిట్లం: కామారెడ్డి జిల్లా పిట్లం మండల పరిధిలోని శిద్దాపూర్ నుంచి మట్టెల్చేరు వరకు ఉన్న ప్రధాన రహదారి గుంతలమయంగా మారడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రహదారిపై అడుగడుగునా ఏర్పడిన గుంతలతో ప్రయాణం ప్రమాదకరంగా మారింది. ముఖ్యంగా రాత్రివేళల్లో గుంతలు కనిపించక ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని వాహనదారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రహదారి దుస్థితిపై సంబంధిత అధికారులు వెంటనే స్పందించి చర్యలు తీసుకోవాలని, గుంతలను పూడ్చి రహదారి మరమ్మతులు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.

# హిందీ భాషా వికాసానికి విశేష కృషి చేస్తున్న బి. శారద



ఇది కద నిజం న్యూస్ పాలకుర్తి సెప్టెంబర్ 13

హిందీ దివస్ సందర్భంగా పాలకుర్తిలోని టీజీఎస్‌డబ్ల్యూఆర్ఎస్/జేసీ(జీ) పాఠశాలలో టీజీటీ హిందీ ఉపాధ్యాయినిగా విధులు నిర్వహిస్తున్న శ్రీమతి బి. శారద హిందీ భాషాభివృద్ధికి, విద్యార్థుల్లో హిందీపై ఆసక్తిని పెంపొందించేందుకు చేస్తున్న కృషిని పలువురు అభినందించారు. శారద విద్యార్థులకు హిందీని కేవలం పాఠ్యాంశంగా కాకుండా సులభమైన, ఆసక్తికరమైన బోధనా పద్ధతుల ద్వారా బోధిస్తూ భాషా నైపుణ్యాలను అభివృద్ధి చేస్తున్నారు.వినడం, మాట్లాడటం, చదవడం, రాయడం వంటి నాలుగు ప్రధాన భాషా నైపుణ్యాలపై ప్రత్యేక దృష్టి సారిస్తూ విద్యార్థులను ప్రోత్సహిస్తున్నారు.విద్యార్థుల్లో హిందీపై ఆసక్తిని పెంచేందుకు కవితలు, కథలు, వ్యాసరచన, వక్తృత్వ పోటీలు, సంభాషణ కార్యక్రమాలు, పాటలు, సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహిస్తూ వారి ప్రతిభను వెలికితీసేందుకు కృషి చేస్తున్నారు. హిందీ దివస్ సందర్భంగా హిందీ భాష ప్రాముఖ్యతను వివరిస్తూ, భారతదేశ భాషా వైవిధ్యంలో హిందీకి ఉన్న ప్రత్యేకతను విద్యార్థులకు తెలియజేశారు.మాతృభాషను గౌరవిస్తూనే ఇతర భాషలను నేర్చుకోవడం ద్వారా జ్ఞానం, స్నేహభావం, జాతీయ సమైక్యత మరింత బలపడతాయని విద్యార్థులకు సూచించారు. విద్యార్థుల స్థాయికి అనుగుణంగా వినూత్న బోధనా పద్ధతులను అవలంబిస్తూ, చదువులో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ చూపడం ద్వారా వారిలో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తున్నారని పలువురు పేర్కొన్నారు.అలాగే విద్యార్థుల్లో క్రమశిక్షణ, నైతిక విలువలు, జాతీయ భావన, భాషా సంస్కృతి, సృజనాత్మకతను పెంపొందించేందుకు శారద నిరంతరం కృషి చేస్తున్నారని తెలిపారు.ఉత్తమ ఉపాధ్యాయినిగా విద్యార్థులకు మార్గదర్శకురాలిగా నిలుస్తూ పాఠశాల అభివృద్ధిలోనూ తన వంతు బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తిస్తున్నారని అభినందించారు .ఈ సందర్భంగా టీజీఎస్‌డబ్ల్యూఆర్ఎస్/జేసీ(జీ) పాలకుర్తి పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, పలువురు ప్రముఖులు శ్రీమతి బి. శారదకు హిందీ దివస్ శుభాకాంక్షలు తెలిపారు.హిందీ భాషాభివృద్ధికి, విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు ఆమె మరింత సేవ చేయాలని ఆకాంక్షించారు.

# జనగామలో ఘనంగా ఉత్తమ ఉపాధ్యాయుల పురస్కార వేడుకలు




ఇది కద నిజం న్యూస్ జనగామ సెప్టెంబర్ 13

జనగామ జిల్లాలో టీఆర్ఎస్ఎంఏ ఆధ్వర్యంలో ఉత్తమ ఉపాధ్యాయుల పురస్కార వేడుకలు ఘనంగా నిర్వహించారు.జిల్లాలోని 60 పాఠశాలలకు చెందిన 120 మంది ఉపాధ్యాయులను ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపిక చేసి పురస్కారాలతో సత్కరించారు.ఈ సందర్భంగా శాతపురం ఎక్స్‌రోడ్‌లోని బాలసరస్వతి పాఠశాల, కేరళ విజన్ మోడల్ స్కూల్‌కు చెందిన ఉపాధ్యాయులు బానోతు బాలు కుమార్, టి. అఖిల్ కేరళ ఉత్తమ ఉపాధ్యాయుల పురస్కారాలను అందుకున్నారు.బానోతు బాలు కుమార్ గత 20 సంవత్సరాలుగా ఉపాధ్యాయుడిగా సేవలందిస్తూ వేలాది మంది విద్యార్థులకు విద్యాబోధనతో పాటు క్రమశిక్షణ, నైతిక విలువలను బోధిస్తూ వారి భవిష్యత్తుకు మార్గనిర్దేశం చేస్తున్నారు.విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి ఆయన అందిస్తున్న సేవలను గుర్తించిన నిర్వాహకులు ఈ గౌరవాన్ని అందించారు.ఉత్తమ ఉపాధ్యాయులుగా పురస్కారాలు అందుకున్న బాలు కుమార్, టి. అఖిల్ కేరళను కేరళ విజన్ మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ సింధు ప్రశాంతి, ఎన్. ప్రశాంత్‌తో పాటు ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు అభినందించారు.

# చరిత్రను వక్రీకరించే మతోన్మాద విధానాలను తిప్పికొడదాం




ఇది కద నిజం న్యూస్ వరంగల్ సెప్టెంబర్ 13

తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట చరిత్రను వక్రీకరించే మతోన్మాద, అవకాశవాద రాజకీయ విధానాలను ప్రజలు తిప్పికొట్టాలని ఎంసీపీఐయూ నాయకులు పిలుపునిచ్చారు.తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వార్షికోత్సవాల సందర్భంగా ఆదివారం కాశీకుంటలో రంగశాయిపేట ఏరియా కమిటీ ఆధ్వర్యంలో సభ నిర్వహించారు. ఏరియా కార్యదర్శి గణేపాక ఓదెలు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ఎంసీపీఐయూ వరంగల్ నగర కార్యదర్శి మాలోత్ సాగర్, రాష్ట్ర కమిటీ సభ్యులు నర్ర ప్రతాప్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..భూమి, భుక్తి, వెట్టి చాకిరీ విముక్తి కోసం తెలంగాణ రైతాంగం 1946 సెప్టెంబర్ 11 నుంచి 1951 అక్టోబర్ 21 వరకు వీరోచిత పోరాటం సాగించిందన్నారు.సామాన్య ప్రజలను చైతన్యపరిచి, నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా పోరాటానికి సమీకరించడంలో కమ్యూనిస్టు పార్టీ, ఎర్రజెండా కీలక పాత్ర పోషించాయని పేర్కొన్నారు. ఈ పోరాటంలో అనేక మంది తమ ప్రాణాలను త్యాగం చేశారని గుర్తుచేశారు.అయితే, తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట చరిత్రను బీజేపీ, ఆర్ఎస్ఎస్ తమ రాజకీయ ప్రయోజనాల కోసం వక్రీకరిస్తున్నాయని వారు ఆరోపించారు.ఆనాటి పోరాటాన్ని కేవలం హిందూ--ముస్లిం ఘర్షణగా చిత్రీకరిస్తూ ప్రజలను పక్కదారి పట్టించే ప్రయత్నాలు జరుగుతున్నాయని విమర్శించారు. ఇలాంటి చారిత్రక వక్రీకరణలను ప్రజలు తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు.తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వాస్తవ చరిత్రను ప్రజలకు తెలియజేయడంలో గత బీఆర్ఎస్ ప్రభుత్వం, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం కూడా విఫలమయ్యాయని వారు విమర్శించారు.కేంద్ర, రాష్ట్ర పాలకులు రాజకీయ ప్రయోజనాల కోసం మతపరమైన, అవకాశవాద విధానాలను అవలంబించకుండా చారిత్రక వాస్తవాలను ప్రజలకు వివరించాలని డిమాండ్ చేశారు.సెప్టెంబర్ 10 నుంచి 17 వరకు రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వార్షికోత్సవాలను విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు.ఆనాటి వీరోచిత పోరాట వారసత్వాన్ని కొనసాగిస్తూ చరిత్రను వక్రీకరించే శక్తులకు ప్రజలు తగిన సమాధానం చెప్పాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎంసీపీఐయూ జిల్లా కమిటీ సభ్యులు మాలోత్ ప్రత్యూష, అప్పనపురి నరసయ్య, శాఖ కార్యదర్శులు కొత్తగట్టు పూలమ్మ, ముత్యం లలిత, ఎం.డి. మున్ని, చిన్నబెల్లి యాకయ్య, నాయకులు కొండ కొమరమ్మ, నాగలక్ష్మి, సమ్మక్క, నర్సమ్మ, చంద్రశేఖర్, మనెమ్మ, ఎం. శ్రీను, ఎం. వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

